సమావేశంలో పాల్గొన్న అధికారులు (ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ఎమ్.గౌతమి)

వికలాంగుల సంక్షేమానికి చర్యలు

కలెక్టర్ ఎమ్.గౌతమి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం నుంచి అన్ని సంక్షేమ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నట్లు కలెక్టర్ ఎమ్.గౌతమి తెలిపారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వైకల్యంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దివ్యాంగుల హక్కుల చట్టం, 2016 ప్రకారం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం జిల్లా స్థాయిలో కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. దివ్యాంగులకు సైతం మిగిలిన వారిలాగే అవకాశాలు కల్పించడమే కమిటి లక్ష్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన వికలాంగుల హక్కుల నిబంధనలు, 2023పై అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇకపై ప్రతి ఆరు నెలలకోసారి కమిటీ సమావేశం నిర్వహిస్తామన్నారు. వీలైనంత త్వరగా కమిటీలో నామినేటెడ్ సభ్యులను ఎంపిక చేయాలని విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ ఏడీ రసూల్‌ను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోనూ విభిన్న ప్రతిభావంతుల రాకపోకలకు సౌకర్యవంతంగా ఉండేలా ర్యాంపులు ఏర్పాటు చేయించాలని పంచాయతీ రాజ్ ఎస్ఈని ఆదేశించారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ఒక గెజిటెడ్ అధికారిని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో నియమించాలన్నారు. విభిన్న ప్రతిభావంతుల ఖాళీలను నింపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా వికలాంగుల కోసం ప్రత్యేక నైపుణ్యాభివద్ధి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, డీఆర్డీఏ పీడీ నరసింహా రెడ్డి, ఎల్డీఎం నాగరాజ రెడ్డి, జెడ్పీ సీఈవో భాస్కర్ రెడ్డి, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, డీపీఓ ప్రభాకర్ రావు, మెప్మా పీడీ విజయలక్ష్మి, పంచాయతీ రాజ్ ఎస్ఈ భాగ్యరాజ్, ఆర్అండ్‌బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

నాడు లాగేసుకున్నారు.. నేడు పంచేశారు..!

బుధవారం నాడు జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రిని అడ్డుకునే ప్రయత్నం చేసిన నిర్వాసిత రైతులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం పరిధిలోని పోతులనాగేపల్లి రెవెన్యూ గ్రామాల పరిధిలోని వ్యవసాయ భూములను తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో బలవంతంగా లాగేసుకుంటే... వైసిపి హయంలో ఇళ్ల పట్టాల కోసం లే అవుట్‌లు వేసి పంచేశారు. ప్రభుత్వాల నిర్ణయాలతో తరతరాలుగా భూమిపై ఆధరపడి బతుకుతున్న ఈ రైతు కుటుంబాల బాధలు అరణ్యరోదనే అవుతున్నాయి.

నాడు ఏమి జరిగింది..!

ధర్మవరం పట్టణంలోని పేదలకు ఇళ్ల స్థలాల నిర్మాణం కోసమని పోతులనాగేపల్లి గ్రామం పరిధిలో 90 మంది రైతులకు సంబంధించి 210 ఎకరాల భూమిని 2018లో సేకరించాలని అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్ణయించారు. పట్టణానికి ఆనుకుని ధర్మవరం-పుట్టపర్తి రహదారి సమీపంలో ఉండటంతో అక్కడి భూములకు విలువ ఎక్కువగా ఉంది. ప్రభుత్వం మొదట ఎకరానికి రూ.3.50 లక్షలు మాత్రమే పరిహారమిచ్చే విధంగా నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని నిరసిస్తూ రైతులు సిపిఎం, ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఇంత తక్కువ మొత్తానికి ఇవ్వమని ఆందోళన చేయడంతో ఐదు లక్షల రూపాయలకు అధికారులు పెంచుతూ నిర్ణయం చేశారు. అయితే రైతులు అంగీకరించలేదు. భూసేకరణను అడ్డుకున్నారు. అయితే అప్పటి పాలకులు అధికారులతో కలిసి బలవంతంగా

తుంపర్తి రైతుల అరణ్యరోదన

జెసిబిలతో పంటలను ధ్వంసం చేశారు. ఈ సమయంలో రైతులు పెద్దఎత్తున పోరాటానికి దిగారు. ఈ ఆందోళనకు అప్పటి ప్రతిపక్ష నాయకుడిగానున్న ఇప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కూడా మద్దతు తెలిపారు. మరోమారు అధికారులు చర్చలు జరిపి ఐదు లక్షలతోపాటు ఇళ్ల స్థలాలకు సేకరించిన భూమిలో నుంచి నాలుగు సెంట్ల నుంచి 20 సెంట్ల వరకు భూమిని నిర్వాసితులకు ఇస్తామని అప్పటి ఆర్డీవో లిఖితపూర్వకంగా హామీని సైతం ఇచ్చారు. ఇందుకు కొంత మంది రైతులు అంగీకరించారు. 38 మంది రైతులు ఈ పరిహారం అందుకున్నారు. తక్కిన వారు దీనికి కూడా అంగీకరించకుండా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రస్తుతం ఈ కేసు న్యాయస్థానంలో నడుస్తోంది. ఇదే సమయంలో వైసిపి అధికారంలోకి వచ్చాక ఈ భూములను జగనన్న లే అవుట్ కింద మార్చి పేదలకు పంపిణీ చేశారు. నిర్వాసితులకు మాత్రం పరిహారం అందలేదు. ఇస్తామన్న భూమినీ ఇంత వరకు ఇవ్వలేదు. ఈ ప్రాంతంలో ఎకరం మూడు కోట్ల వరకు విలువ ఉంటే తమకు ఐదు లక్షల రూపాయలు మాత్రమే ఇస్తే సరిపోదని, పెంచాలని కోరుతున్నారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని బుధవారం నాడు కాన్వయ్‌కు అడ్డంగా వెళ్లి వినతిపత్రం అందజేసే ప్రయతాన్ని నిర్వాసిత రైతులు చేశారు.

రైతులకు అన్యాయమే జరిగింది... ఇప్పుడేమీ చేయలేం ...

నాడు టిడిపి హాయాంలో రైతుల నుంచి బలవంతంగా భూసేకరణ చేశారు. ఐదు లక్షల రూపాయలు కోర్టులో డిపాజిట్ చేశారు. దీన్ని పెంచాలని నేను ఎమ్మెల్యే అయిన తరువాత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాను. కాని ఒకసారి పెంచితే రాష్ట్రంలో మరికొన్ని చోట్ల ఇటువంటి డిమాండ్లు వస్తాయని, పెంచలేమని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. గత పాలకులు చేసిన తప్పులకు పరిహారం విషయంలో రైతులకు అన్యాయం జరిగింది.

కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి,
ధర్మవరం ఎమ్మెల్యే.

న్యాయమైన పరిహారం ఇవ్వాలి

తెలుగుదేశం ప్రభుత్వ హయంలో బలవంతంగా భూసేకరణ చేస్తుంటే, రైతులకు అండగా సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం చేశాం. ఐదు లక్షల పరిహారంతోపాటు, 20 సెంట్ల వరకు స్థలమిస్తామని అప్పటి ధర్మవరం ఆర్డీవో లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారు. కాని అమలు జరగలేదు. వాస్తవిక ధర ఎకరానికి అక్కడ మూడు కోట్ల వరకు ఉంది. ఇప్పుడు ఇచ్చే పరిహారం నామమాత్రంగా ఉందని రైతులు చెబుతున్నారు. పెంచి ఇవ్వాలని కోరుతున్నారు. ప్రభుత్వం పరిశీలించి పెంచి ఇవ్వాలి. అదే విధంగా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలి. దీనిపై రైతులు చేసే పోరాటానికి తమ మద్దతు ఉంటుంది.

ఎం.ఇంతియాజ్,
సిపిఎం జిల్లా కార్యదర్శి, సత్యసాయి జిల్లా.

నాటి అన్యాయంపై టిడిపి స్పందించాలి

రైతులు ముఖ్యమంత్రి కాన్వాయ్‌కు అడ్డుపడి తమ సమస్యను విన్నవించే ప్రయత్నం చేశారు. కాని ముఖ్యమంత్రి రైతుల సమస్యలను వినకుండానే వెళ్లిపోయారు. తాము కూడా ఈ రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాం. అయితే టిడిపి హయాంలో జరిగిన బలవంతపు భూసేకరణపైనా కూడా లోకేష్ స్పందించాల్సిన అవసరముంది. ఇద్దరి మధ్యలో రైతులు నష్టపోయారు. వారిని ఆదుకునే చర్యలు ఇప్పటికైనా ప్రభుత్వం చేపట్టాలి. రైతులతో చర్చించి న్యాయమైన పరిహారం అందించాలి.

వి.రాంభూపాల్,
సిపిఎం జిల్లా కార్యదర్శి, అనంతపురం.

కోర్టులో ఉన్నందునే పరిహారం అందలేదు

పోతులనాగేపల్లి పరిధిలో 90 మంది నిర్వాసిత రైతులుంటే 38 మంది రైతులకు పరిహారం అందింది. తక్కిన వారు అంగీకరించక కోర్టుకు కెళ్లారు. దీంతో వారికివ్వలేకపోయాం. పరిహారం మొత్తం ధర్మవరం ఆర్డీవో వద్దనే ఉంది. ఈ వివాదం పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. తప్పుడు సమాచారాన్ని ప్రచురించడాన్ని ప్రసారం చేయడాన్ని ఖండిస్తున్నట్టు కలెక్టర్ అరుణ్‌బాబు పేర్కొన్నారు.

అరుణ్‌బాబు సత్యసాయి జిల్లా కలెక్టర్.

కార్యదీక్షకు మారుపేరు భగీరథుడు

జయంతి వేడుకల్లో నాయకులు, అధికారులు

భగీరథ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కార్యదీక్ష, ప్రయత్నంకు మారుపేరు మహర్షి భగీరథుడు అని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. భగీరథ మహర్షి జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం నాడు అనంతపురం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నిర్వహించారు. కేర్ అండ్ క్యూర్ హాస్పిటల్ వద్ద ఉన్న భగీరథ మహర్షి విగ్రహానికి ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయగిరిజమ్మ, కలెక్టర్ పి.గౌతమి, నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ జిల్లాలో ఉప్పర, సగర అని పిలవబడుతూ వెనుకబడిన తరగతుల వారు చాలామంది ఉన్నారని, వారిని గుర్తిస్తూ ప్రభుత్వం అధికారికంగా భగీరథ మహర్షి జయంతిని జరుపుతోందన్నారు. భగీరథ మహర్షి గడిపిన జీవితం, చేసిన బోధనలు అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రయత్నానికి, కార్యదీక్షకు భగీరథ మహర్షి మారుపేరన్నారు. అని అన్నారు. ఒక కార్యక్రమాన్ని చేయాలంటే పట్టుదలతో, చిత్తశుద్ధితో కషిచేసిన వారిని అపర భగీరథుడు అని అంటారన్నారు. భగీరథ మహర్షిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గంగ కోసం భగీరథ ప్రయత్నం చాలా గొప్పదన్నారు. భగీరథ మహర్షి స్ఫూర్తి అందరిలోనూ కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ హరిత, ఆహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, ఏడీసీసీ బ్యాంక్ ఛైర్‌పర్సన్ లిఖిత, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బు కొఠారి, బీసీ వెల్ఫేర్ అధికారులు, సగర కుల నాయకులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ

అనంతపురం కలెక్టరేట్ : జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ విశ్రాంత ఉద్యోగులు "వెల్ఫేర్ గ్రూప్ ఫ్రెండ్స్" పేరిట, విశ్రాంత ఉద్యోగులు, స్నేహితులు, పూర్వ విద్యార్థుల సహకారంతో స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఎదురుగా, జవహర్ బాలభవన్ కాంపౌండ్ ముందు నెల రోజులుగా ఉచిత మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.పెద్దన్నగౌడ్, శీలా జయరామప్ప జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి యు.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమం నిర్వహణలో పాలు పంచుకోవడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు రామకష్ణ, ప్రభాకర్, రమేష్, దానియల్ ప్రభాకర్, వరదరాజులు, చంద్రశేఖర్ రెడ్డి, వేణుగోపాల్, సూర్యనారాయణ, మధుసూదన్, నిర్వాహకులు శ్రీరాములు, ఎఎస్ఎన్.రాజు, రాజశేఖర్, నగేష్, నారాయణ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విజ్ఞాన్ విజయభేరి

ఉత్తమ మార్కులు సాధించిన విజ్ఞాన్ విద్యార్థులు

ప్రజాశక్తి-అనంతపురం

బుధవారం నాడు వెలువడిన ఇంటర్ జూనియర్ ఫలితాల్లో నగరంలోనివిజ్ఞాన్ విద్యా సంస్థ అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎం.శివశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో అక్షయ రెడ్డి 462, బాలకష్ణ 457, శ్రీపాద సాయిరాం 454, లక్ష్మీ మునీశ్వర్ 452, కీర్తన 451, మహమ్మద్ ఫర్హాన్ 450, హర్షద్ 440 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ విభాగంలో నవ్య శ్రీ 972, వెంకటేశ్వరరావు 963, బైపిసి విభాగంలో అనురాధ 886, హేమ చంద్రిక 869 మార్కులు సాధించారన్నారు. బైపిసి విభాగంలో 900 మార్కులకు పైగా 54 మంది విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ తులసీదాస్ కళాశాల బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

శ్రీ వివేకానంద విద్యార్థుల విజయదుందుభి



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో కరస్పాండెంట్ కె.రవీంద్రచౌదరి

ప్రజాశక్తి-అనంతపురం

ఇంటర్మీడియట్ ఫలితాల్లో అనంతపురం శ్రీ వివేకానంద విద్యాసంస్థల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఈ సందర్భంగా శ్రీ వివేకానంద విద్యాసంస్థల కరస్పాండెంట్ కె.రవీంద్రచౌదరి మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఆర్.విష్ణువర్ధన్ ఎంపిసిలో (461/470) సాధించినట్లు తెలిపారు. ఎంపిసి విభాగంలో ఉ.అర్చన(460), ఎం.జాహ్నవి(458), వై.శ్రీవాణి(456), ఎల్.శ్రీకాంత్‌రెడ్డి(456), జి.భవ్యశ్రీ(455), పి.మాబుఖాన్(453) మార్కులు సాధించారన్నారు. బైపిసిలో అత్యధికంగా జి.భాను (426/440) మార్కులు సాధించినట్లు తెలిపారు. డి.కావేరి బైపిసిలో (424) మార్కులు వచ్చాయన్నారు. సిఇసిలో ఎన్.హర్షిత(472/500), డి.దివ్య (465/500) మార్కులు వచ్చినట్లు వెల్లడించారు. మొత్తం ఏ గ్రేడ్‌లు 690, బి గ్రేడ్‌లు 290 మంది సాధించారన్నారు. సీనియర్ ఇంటర్‌లో ఏ.రామిరెడ్డి ఎంపిసిలో అత్యధికంగా(987/1000) మార్కులు సాధించారని చెప్పారు. కె.వినీష్(978/1000), ఎన్.నరసింహ(977/1000), ఎం.శివప్రసాద్‌రెడ్డి(977), ఎం.అరుణ్‌సాయి (974), జి.వసంతలక్ష్మి(974), ఎం.లలిత(971), ఎంపిసి విభాగంలో మార్కులు వచ్చాయన్నారు. బైపిసి విభాగంలో ఎస్.మీనజ్‌బీ (978/1000), బి.ప్రవల్లిక (977/1000), సి.అర్చన(974/1000), సిఇసి విభాగంలో పి.వెన్నెల(946/1000), బి.అంజలి(945/1000) మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్‌లో మొత్తం ఏ గ్రేడ్‌లు 510 మంది, బి గ్రేడ్‌లు 203 మంది సాధించారన్నారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ కె.రవీంద్రచౌదరి, ప్రిన్సిపాళ్ల జెవి.రమణ, యం.లక్ష్మినారాయణ, యం.రామ్‌గోపాల్ నాయుడు, జి.బ్రహ్మానందరెడ్డి, ఎం.సంజీవరాయుడులు అభినందించారు.

మే 1నుంచి వేసవి సెలవులు

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు మేరకు మే 1 నుంచి జూన్ 11వ తేదీ వరకు జిల్లాలో స్టేట్ సిలబస్‌ను అనుసరిస్తున్న అన్ని పాఠశాలలకు వేసవి సెలవులు ఇస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరాం గురువారం పేర్కొన్నారు. వేసవి సెలవుల అనంతరం జూన్ 12వ తేదీ పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయన్నారు. మే 29న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం ఉంటుందన్నారు. 30వ తేదీ విద్యార్థులలు వేసవి సెలవుల్లో విద్యాపరమైన కార్యక్రమాలు ఏమి చేయాలన్న దానిపై అవగాహన కార్యక్రమాలు ఆయా పాఠశాలల్లో నిర్వహిస్తామన్నారు. వేసవి సెలవులలో పాఠశాలలను నిర్వహించరాదన్నారు. నిబంధనలు అతిక్రమించి తరగతులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఇఒ హెచ్చరించారు.

మహిళా రెజ్లర్లపై లైంగిక దాడులు దుర్మార్గం

◆బిజెపి ఎంపీని అరెస్టు చేయాలి ◆అనంతలో ప్రజాసంఘాల నిరసన

నిరసన తెలుపుతున్న ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, రైతు, వ్యకాసం నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

దేశంలో రెజ్లింగ్ క్రీడలో ఒలింపిక్ మెడల్స్ సంపాదించి, దేశ ప్రతిష్టను ప్రపంచానికి చాటిన రెజ్లర్, పహిల్వాన్లపై రెజ్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బిజెపి ఎంపీ బ్రిజు భూషణ్ సింగ్ లైంగిక దాడులకు పాల్పడడం దుర్మార్గమని తక్షణం ఆయన్ను అరెస్టు చేయాలని ఐద్వా, ఎస్ఎఫ్ఐ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రెజ్లర్లపై లైంగిక దాడులకు పాల్పడుతున్న బిజెపి ఎంపీ బ్రిజు భూషణసింగ్‌పై అత్యాచార కేసులు నమోదు చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉదయం అనంతపురం నగరంలోని గాంధీ విగ్రహం దగ్గర ఐద్వా, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశ ప్రతిష్ట, కీర్తిని తమ క్రీడల ద్వారా ప్రపంచానికి చాటుతున్న మహిళా రెజ్లర్స్‌కు దేశంలో సరైన గౌరవం ఇవ్వకపోవడంతో పాటు వారిపైన లైంగిక దాడులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. గత మూడు రోజులుగా ఢిల్లీ నగరంలోని జంతర్‌మంతర్ పలువురు రెజ్లర్స్ వారికి న్యాయం చేయాలని కోరుతూ ధర్నాకు చేస్తున్నారన్నారు. ఈ సంఘటన చూస్తే నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశాన్ని ఏలుతున్న బిజెపి పాలన ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పారు. లైంగిక వేధింపులు, అత్యాచార ఘటనలకు వ్యతిరేకంగా ఈ మహిళా క్రీడాకారులు జరుపుతున్న న్యాయ పోరాటానికి ఢిల్లీ ప్రజలు, మేధావులు మద్దతు తెలుపుతూ ధర్నాలో కూర్చున్నారని చెప్పారు. గత మూడు నెలలుగా సదరు బిజెపి ఎంపీచేత అత్యాచార వేధింపులు, అవమానాలకు గురైన రెజ్లర్లు అందరూ గతంలో కూడా నిరసన తెలిపారన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీ బ్రిజుభూషణ్‌సింగ్ బిజెపి నేత కావట్టి ప్రధాని మోడీ రక్షిస్తున్నారని చెప్పారు. విధిలేని పరిస్థితుల్లో మహిళా క్రీడాకారిణులు మూడు రోజులుగా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్నారని చెప్పారు. దేశప్రతిష్టలను ఇనుమడింపజేస్తున్న మహిళా క్రీడాకారిణులకే రక్షణ లేకపోతే దేశంలో సామన్య మహిళల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తక్షణం ఈఘటనపై బిజెపి ప్రభుత్వం స్పందించి ఎంపీని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి, జిల్లా కార్యదర్శి రాజేశ్వరి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహా, రైతుసంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కష్ణమూర్తి, డివైఫ్ఐ జిల్లా కోశాధికారి నూరుల్లా, శివ, డాన్సుమాస్టర్ వన్నూర్ స్వామి, రజిత, రామంజినమ్మ, అరుణమ్మ, పాల్గొన్నారు.

తాడిపత్రి ప్రజల కోసమే పనిచేస్తా..

జెసి. ప్రభాకర్‌రెడ్డి

ర్యాలీ చేస్తున్న జెసి.ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి తాడిపత్రి

తాడిపత్రి మున్సిపాలిటీ ప్రజలు తనను ఆదరించి ఎన్నుకున్నారని అందుకు వారి కోసం ఎళ్లవేళలా పని చేస్తానని మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటున్న మున్సిపల్ కమిషనర్‌పై జిల్లా అధికారులు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని చేపట్టిన నిరసన కార్యక్రమం గురువారం 4వ రోజు కొనసాగింది. జెసి అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై దీక్షా శిబిరం నుంచి పట్టణంలోని గాంధీ విగ్రహం వద్దకు ర్యాలీగా వెళ్లి గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ వైఖరిపై తెలుగుదేశం పార్టీ పాలకవర్గ కౌన్సిలర్లు 210 వినతిపత్రాలు జిల్లా అధికారులకు అందజేసినా స్పందించకపోవడం బాధాకరం అన్నారు. మున్సిపాల్టీలో ఎవరో పంపిన జెండా ఆమోదించేది లేదన్నారు. అభివద్ధికి సచివాలయం పరిధిలో 20 లక్షల రూపాయలు అని ప్రకటించిన ఆ ఊసే కనిపించలేదన్నారు. మున్సిపాలిటీ వాహనాలు మరమ్మతు చేయించడానికి ముందుకొస్తే హౌస్ అరెస్ట్ చేయించిన ఘనత వీరిది అన్నారు. కలెక్టర్, రీజినల్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అనంతపురం శిబిరం సందర్శించి పాలకవర్గ 15 డిమాండ్లను పరిష్కరించేంత వరకు నిరసన నిర్విరామంగా కొనసాగిస్తామని అన్నారు. అధికార పార్టీ వారికి వత్తాసు పలుకుతూ ఉన్న కమిషనర్ వైఖరి మార్చుకుని పురపాలక సంఘం అభివద్ధికి సహకరించాలని సూచించారు.

ఇంటర్ ఫలితాల్లో అనంత 'నారాయణ' ప్రభంజనం

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో నారాయణ అధ్యాపక బృందం

ఎ.త్రైత (466)

ప్రజాశక్తి-అనంతపురం

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో అనంతపురం నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రతిభను కనబరిచారు. జూనియర్ ఎంపిసి విభాగంలో ఏ.త్రైత 470 మార్కులు గాను 466 మార్కులు సాధించి స్టేట్ సెకండ్‌గా, జిల్లా ఫస్ట్‌గా, రాయలసీమ ఫస్ట్‌గా నిలిచింది. 464 మార్కులుపైగా ఐదు మంది, 460 మార్కులకుపైగా 38 మంది, 400 మార్కులు పైగా 1012 మంది అత్యుత్తమ ఫలితాలు సాధించారు. జూనియర్ బైపీసీలో కుశల్‌సాయి ఈశ్వర్‌రెడ్డి 440 మార్కులు గాను 434 మార్కులు సాధించి జిల్లా ఫస్ట్‌గా నిలిచాడు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో కె.విశ్వనాథరెడ్డి 1000 మార్కులు గాను 989 మార్కులు, ఆర్.జ్యోత్స్న 989 మార్కులు సాధించి జిల్లా ఫస్ట్‌గా నిలిచారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల్లో 985 పైగా 12 మంది విద్యార్థులు 980 పైగా 31 మంది విద్యార్థులు 910 మార్కులు 780 మంది సాధించారు. సీనియర్ బైపిసి విభాగంలో పి.పావని 985 మార్కులు సాధించి జిల్లా ఫస్ట్‌గా నిలిచింది. ప్రవీణ్ 981 మార్కులతో అత్యంత ప్రతిభను కనబరిచారు. అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు, కళాశాల సిబ్బందికి, తల్లిదండ్రులకు అనంతపురం కోర్ డీన్ బద్రీనాథ్, డీన్ శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం వెంకట్రామిరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ శిఖామణి, హిమబిందు, జయలక్ష్మి, ఓబన్నగౌడ్, శ్రీధర్ బాబు, లక్ష్మన్న, ఈశ్వరి, ఏజీఎం హరిప్రసాద్, కేశవరెడ్డి, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీ మాస్టర్స్ విద్యార్థుల విజయభేరి

మొదటి సంవత్సరం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అనంతపురం శ్రీ మాస్టర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసి గ్రూప్‌లో వై.స్నేహలతారెడ్డి 463, జి.మమత 457, సి.బన్నీ 457, వి.ఎం.తారకేశ్వర్ 456, కె.పుష్పహాసిని 453, సి.గగన, 453, డిఆర్.దివ్య 451 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపిసి గ్రూప్‌లో ఎస్.అప్సానా 425, సిఇసిలో బి.సునీత 480, ఎస్.రెడ్డమ్మ 442 మార్కులు సాధించారు. అత్యధిక మంది ఏ గ్రేడ్, బి గ్రేడ్‌లు సాధించారు. ద్వీతీయ సంవత్సరం బైపిసిలో టి.మౌనిక 983 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. ఎస్.కవిత 971 మార్కులతో ద్వితీయ స్థానం, ఎం.మౌనిక 967 మార్కులు తృతీయ స్థానలో నిలిచారు. ద్వీతీయ సంవత్సరం ఎంపిసిలో సి.హర్షవర్ధన్ 975, కె.దీక్షిత్‌కుమార్ 974, టి.అఖిల 972, బి.చాందిని 971, కె.దినేష్ 965, కె.కిరణ్‌కుమార్ 965, పి.అక్షయ్‌కుమార్ 961 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను శ్రీ మాస్టర్స్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్‌లు ఆర్.రవీంద్రరెడ్డి, కెవి.శివారెడ్డి, కె.శశికుమార్, ఎం.వెంకట రెడ్డి, ఎస్.నరేంద్ర కుమార్ యాదవ్, ప్రిన్సిపల్ వై.బాల భాస్కర్‌లు అభినందించారు.

రెండవ సంవత్సరం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు

నియామకపత్రాలు అందజేస్తున్న డిఈఓ సాయిరామ్

98-డీఎస్సీ కౌన్సిలింగ్‌కు నలుగురు హాజరు

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు డీఎస్సీ-98 అభ్యర్థుల కౌన్సెలింగ్‌కు గైర్హాజరైన 48 మంది అభ్యర్థులకు గురువారం ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌కు 48 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా నలుగురు హాజరయ్యారని, వీరికి కౌన్సెలింగ్ నిర్వహించి నియామక ఉత్తర్వులు అందజేసినట్లు డిఈఓ ఎం.సాయిరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీలు కృష్ణయ్య, ఉదయ్‌భాస్కర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ పరీక్షల మూల్యాంకనం ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

నగరంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఓపెన్ స్కూల్ పరీక్షల మూల్యాంకనం ప్రారంభమైంది. ఈ ప్రక్రియను డీఈవో ఎం.సాయిరామ్, ఏసి గోవిందునాయక్ పరిశీలించారు. మొత్తం 18 వేల జవాబు పత్రాలు వచ్చాయని, ఇందుకు 400 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ ఈ నెలాఖరు వరకూ కొనసాగుతుందన్నారు.

అనంతపురం జేఎన్టీయూ బీ.టెక్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జేఎన్టీయూ పరిధిలో నిర్వహించిన బీ.టెక్ ప్రథమ సంవత్సరం ఒకటో సెమిస్టర్ (ఆర్20) రెగ్యులర్, సప్లిమెంటరీ, (ఆర్15), (ఆర్19) సప్లిమెంటరీ, ఎంబీఏ ఒకటో సెమిస్టర్ (ఆర్17) సప్లిమెంటరీ, ఎంసీఏ నాలుగు, ఐదో సెమిస్టర్ (ఆర్17) సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ ఆఫ్ వాల్యుయేషన్ ఆచార్య ఇ. కేశవరెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆచార్య బి.చంద్ర మోహన్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫలితాల కోసం జెఎన్‌టియూ వెబ్‌సైట్ http://jntuaresults.ac.in ను సంప్రదించాలని తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-శింగనమల

ఇంటర్ ఫలితాలోల శింగనమల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటాచు. సెకండియర్‌లో 48 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 22 మంది(45%) ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో 37 మంది పరీక్షకు హాజరుకాగా 13 మంది(35%) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సిఈసి విభాగంలో కె.రత్నకుమార్ 912, కె. హేమలత 905 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ ఎన్.మహమ్మద్ షఫీ తెలిపారు, కేజీబీవీ కళాశాలలో 35 మంది పరీక్షకు హాజరుకాగా 14 మంది విద్యార్థినులు (40%) ఉత్తీర్ణత సాధించారని, ఎల్.నాగేశ్వరి 872 మార్కులు సాధించిందని ప్రిన్సిపల్ ఝాన్సీ తెలిపారు.

ఓర్వలేకే సీఎం జగన్‌పై కాలవ విమర్శలు

ప్రజాశక్తి-అనంతపురం

సీఎం జగన్మోహన్‌రెడ్డి నార్పల పర్యటన విజయవంతం కావడంతో ఓర్వలేక అనంతపురం పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు విమర్శలు చేస్తున్నారని జిల్లా వైసిపి అధ్యక్షుడు పైలా నరసింహయ్య విమర్శించారు. నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సభకి వచ్చిన విద్యార్థులు, ప్రజల నుంచి స్పందన బాగుందన్నారు .

ఇంటర్ తప్పిన విద్యార్థులకు వి మ్యాట్‌లో శిక్షణ

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు నగరంలోని జీసస్ నగర్ మెయిన్ రోడ్డులో ఉన్న వి.మ్యాట్ అకాడమీలో శిక్షణ ఇస్తామని అకాడమీ డైరెక్టర్ హనుమంతరెడ్డి గురువారం తెలిపారు. విద్యార్థులు ఫెయిల్ అయిన కారణాలు తెలుసుకొని వారు పాసయ్యేలా శిక్షణ ఇస్తామని తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ ఫలితాలు రాబట్టేలా అకాడమీలో శిక్షణ ఇస్తామన్నారు.

'శ్రీ చైతన్య'లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని రుద్రంపేట బైపాస్‌లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి ఏజీఎం సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఐదో తరగతి విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. అనంతరం ఆయన ప్రైమరీ నుంచి హైస్కూల్‌కు వెళ్లే విద్యార్థులకు అకడమిక్స్‌కు సంబంధించి ఎన్నో విషయాలను తెలిపారు. ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలని, క్రమశిక్షణతో మెలగాలని, తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. విద్యార్థులు వివిధ వేషధారణలు, ఆటపాటలు, ఉపన్యాసాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో డీన్ సతీష్ ప్రైమరీ ఇన్‌ఛార్జి సరిత, ఏవో విజయకష్ణ, డాన్స్ మాస్టర్ విష్ణు, డ్రాయింగ్ మాస్టర్ మధుకర్, పిఈటి శివప్రసాద్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ డే లో పాల్గొన్న విద్యార్థులు, ఏజీఎం సుబ్బారెడ్డి, సిబ్బంది

గుత్తిలో ఊడిపడిన విద్యుత్‌దీపాలు

అంధకారంలో ఎన్టీఆర్ సర్కిల్.. పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని పత్తికొండ రోడ్డు కూడలి మధ్యలో ఉన్న ఐమాస్ లైట్లు స్తంభం నుంచి ఊడి కింద పడ్డాయి. దీంతో వారం రోజులుగా ఎన్టీఆర్ సర్కిల్‌లో రాత్రి వేళ అంధకారం నెలకొంది. ఐదేళ్ల క్రితం మున్సిపల్ అధికారులు రూ. 40 వేలు వెచ్చించి 200 వాట్స్ ఐమాస్ లైట్లు పత్తికొండ రోడ్డు కూడలిలో ఉన్న స్తంభానికి ఏర్పాటు చేశారు. అయితే కోతుల చేష్టలకు అవి ఊడి కింద పడగా వాటిని సిబ్బంది మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. వాటికి మరమ్మతులు చేసి స్తంభానికి ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల పట్టణంలో చోరీలు, చైన్ స్నాచింగ్‌లు అధికమయ్యాయి. నిత్యం జన సంచారం ఉండే ఆ కూడలిలో రాత్రివేళ చీకటిగా ఉండడంతో ప్రజలు భయాందోళనలతో సంచరిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఐమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గుత్తిలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో ఊడిపడిపోయిన ఐమాస్ లైట్లు

రేపు నవోదయ ప్రవేశ పరీక్ష :డిఇఒ

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

ఈ నెల 29వ తేదీ జవహర్ నవోదయ ఐదో తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని, అందరూ సమన్వయం చేసుకుని పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని డిఇఓ ఎం.సాయిరామ్ ఆదేశించారు. నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల డ్రామా హాలులో గురువారం జవహర్ నవోదయ ఐదో తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహణపై సిఎస్, సిఎల్ఓలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డిఇఓ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో జవహర్ నవోదయ ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు 8,774 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకొన్నారన్నారు. ఈ నెల 29వ తేదీ 42 పరీక్ష కేంద్రాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1:30 గంట వరకూ పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతామని, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులకు బల్లలు, లైట్లు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, తాగునీరు, తదితర వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసి గోవిందునాయక్, జవహర్ నవోదయ ప్రిన్సిపల్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో మెరుగైన వైద్య సేవలందించాలి

సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణంలోని వంద పడకల సామర్థ్యం ఉన్న ప్రభుత్వా స్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆయన సారథ్యంలో గురు వారం సిపిఎం పట్టణ కమిటీ బృందం ప్రభుత్వాస్పత్రిని సందర్శిం చి రోగులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. అనంతరం కొవిడ్ సమయంలో కేంద్రం సరఫరా చేసిన వైద్య పరికరాల గదిని, ఐసియూ గదిలో పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిపిఎం పోరాలా ఫలితంగా ఆపరేషన్ థియేటర్‌ను పున్ణ ప్రారంభించినా బెడ్లు కొరతతో ఆపరేషన్లు మధ్యాహ్నం వరకే చేస్తున్నారన్నారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా కొన్ని వైద్య పరికరాలు ఉపయోగంలోని రాలేదన్నారు. కొవిడ్ సమయంలో వెంటిలేటర్లు లేక పలువురి ప్రాణాలు పోయాయన్నారు. కోట్ల రూపాయల విలువ చేసే వెంటిలేటర్లు, బెడ్లను ఒక గదిలో వేసి ఉంచడం సూపరింటెండెంట్ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. పేరుకే ఐసియూ వార్డు అని, అత్యాధునిక వైద్య పరికరాలు రోగులకు అందుబాటులో లేవన్నారు. గతంలో జనరల్ వార్డులో కొవిడ్ రోగులకు వాడిన బెడ్స్ తీసేసి కొత్త బెడ్లును వేయాలని, రోగులకు తాగునీరు, రోగుల కోసం వచ్చిన వారికి మరుగుదొడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి శ్రీనివాసులు, కసాపురం రమేష్, రాము నాయక్, సంచార జాతుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ఫస్ట్ ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన శస్త్ర కళాశాల విద్యార్థులు

ఇంటర్ ఫలితాల్లో శస్త్ర, శ్రీసాయి విద్యార్థుల విజయఢంకా

ప్రజాశక్తి-గుంతకల్లు

ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని శస్త్ర, శ్రీసాయి కళాశాలల విద్యార్థులు విజయ ఢంకా మోగించినట్లు గురువారం ఆ కళాశాలల యాజమాన్యం చంద్రశేఖర్, ఎవి.రమణ తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపిసిలో వై.భరత్ కుమార్ (463/470), జి.దీపిక (421/470), ఎస్.ఫాతిమా (420/470) మార్కులు సాధించారన్నారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో ఎస్ఎండి.ఫహీం (981/1000), కెఎస్. మౌలాబి (978/1000), బైపిసిలో పి.ధరణి (980/1000), జి.కావ్య (975/1000), ఎంఈసిలో కె.అమన్ (961/1000), పి.రాహుల్ బాషా (958/1000), సిఇసిలో పి.జయశ్రీ (945/1000) మార్కులు సాధించా రన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన అధ్యాపక బందాన్ని అభినందించారు.

సెకండ్ ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన శస్త్ర కళాశాల విద్యార్థులు

అనుషారాణికి ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలి అభినందనలు

ప్రజాశక్తి -ఆత్మకూరు

కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి ఉరుముల సోమశేఖర్ కూమార్తె ఉరుముల అనూషరాణి ఆర్‌డిటి సహకారంతో శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ చదివి 972/1000 మార్కులు సాధించింది. దీంతో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు సావిత్రమ్మ గురువారం ఆత్మకూరులో అనూషరాణిని అభినందించారు. ఆమె మాట్లాడుతూ అనూషరాణి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శివ శంకర్, ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి రామయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు జయమ్మ, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కష్ణవేణి, వెంకటమ్మ, సరస్వతమ్మ, టిడిపి మండల నాయకుడు ఉరుముల ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

అనూషరాణిని అభినందిస్తున్న సావిత్రమ్మ

సంజీవరాయ విద్యానికేతన్‌లో ఘనంగా ముగింపు వేడుకలు

శింగనమల : మండల పరిధిలోని చిన్న మట్లగొంది గ్రామంలో ఉన్న సంజీవరాయ విద్యానికేతన్‌లో గురువారం విద్యా సంవత్సరం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే పోటీ పరీక్షలో పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆ పరీక్షలో రస్మిత జిల్లా స్థాయిలో 5వ ర్యాంకు, బీ.కత్తిక 22వ ర్యాంకు, మరికొందరు విద్యార్థులు 51, 62, 63, 64, 89 ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందని ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు తెలిపారు.

కేజీబీవీలో 79.48 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-గుత్తి

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ ఒకేషనల్ పరీక్షల్లో విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ విద్యా సంవత్సరంలో మొదటి సారిగా ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సును ప్రవేశ పెట్టారు. ఎంపిహెచడబ్ల్యూ(ఎఫ్)లో 39 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 31 మంది (79.48 శాతం) ఉత్తీర్ణత సాధించారు. వై.గౌతమి (481/500), ఆర్.వాణిబాయి(465/500), టి.గురులక్ష్మి (457/500) సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలిచారని ప్రిన్సిపల్ ఎం.రుద్రాక్షి తెలిపారు.

ప్రొబేషన్ డిక్లేర్ చేయాలి

విఆర్ఒల వేడుకోలు

ప్రజాశక్తి-ఆత్మకూరు

మండలంలో విఆర్ఏల నుంచి పదోన్నతి పొందిన విఆర్ఒలు మూడేళ్లుగా రెగ్యులర్ విఆర్ఒలతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఇప్పటికీ వారికి ప్రొబేషన్ కేటాయించకపోవడంతో చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. రోజురోజుకూ కుటుంబ ఖర్చులు పెరిగిపోతుండగా నెలకు వీరికి ఇస్తున్న రూ.15 వేలు కుటుంబ పోషణకు ఏమాత్రం సరిపోవడం లేదని వాపోతున్నారు. వీరు మూడేళ్లుగా తమ పరిధిలో పూర్తి స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ప్రొబేషన్ పూర్తయి శాశ్వత ఉద్యోగులుగా మారాలంటే సర్వే పరీక్ష ఉత్తీర్ణులవ్వాలని ప్రభుత్వం నిబంధన విధించింది. ఆ పరీక్ష వీరికి ఏడాదిలోగా నిర్వహించాల్సి ఉండగా ప్రభుత్వం రెండేళ్ల తర్వాత నిర్వహించింది. ఆ పరీక్షలో సగానికి పైగా ఉత్తీర్ణులైనా నేటికీ వారికి ప్రొబేషన్ డిక్లేర్ చేయకపోవడంతో అదే జీతంతో కొనసాగుతున్నారు. ఇప్పటికే పలుమార్లు జిల్లా ఉన్నతాధికారులకు తమ సమస్యలను మొర పెట్టుకున్నా ఫలితం లేకపోయింది. ఇకనైనా అధికారులు స్పందించి ప్రొబేషన్ డిక్లేర్ చేయాలని వారు కోరుతున్నారు.

ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకం

చైర్‌పర్సన్‌గా బోయ సుశీలమ్మ, వైస్ చైర్మన్‌గా చిదంబరి

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీని నియమిస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్ పర్సన్‌గా బోయ సుశీలమ్మ, వైస్ చైర్మన్‌గా పి.చిదంబరిలను నియమించారు. మరో 20 మంది సభ్యులతో ఏడాది వ్యవధితో కొత్త కమిటీని ప్రభుత్వం నియమించింది. సభ్యులుగా హనుమంత రాయుడు, కపట్రాల్ల బషీర్, మల్‌కేష్, చౌదరి, లలిత, వనజ,హేమవతి, జానకి బాయి, విజయనిర్మల, విష్ణు వందన, రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, బాలకృష్ణ, వజ్రకరూరు పిఎసిఎస్ అధ్యక్షుడు సుధీర్ రెడ్డి, జిల్లా అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ అధికారి, ఉరవకొండ ఏడిఏ, ఉరవకొండ సర్పంచ్ లలిత సభ్యులుగా నియమితులయ్యారు. నూతన కమిటీ నియామకానికి కషి చేసిన నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డికి నూతన కమిటీ కతజ్ఞతలు తెలిపింది. నూతన కమిటీకి పలువురు అభినందనలు తెలిపారు.

బోయ సుశీలమ్మ

పిఎఫ్‌పై అవగాహన సదస్సులో పాల్గొన్న ఓబులు, అధికారులు

పిఎఫ్‌పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

బుక్కరాయసముద్రం నుంచి సిద్దరాంపురం గ్రామం వెళ్లే దారిలో ఉన్న పశువుల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఆఫీస్ వద్ద గురువారం ప్రావిడెంట్ ఫండ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అసిస్టెంట్ కమిషనర్ అశ్వినిరాజా, ఈఓ శ్రీనివాసులు నాయక్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు, శ్రీరాంరెడ్డి, సత్యసాయి వాటర్ వర్క్స్ యూనియన్ నాయకులు కొన్ని ప్రతిపాదనలు చేశారు. ఓబులు మాట్లాడుతూ వేలాది మంది సంఘటిత, అసంఘటిత కార్మికులు పిఎఫ్‌కు సంబంధించి అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సదస్సు జరిగిన చిరునామా తెలియకపోవడంతో చాలామంది కార్మికులు వెనక్కి వెళ్లారని, కార్మిక సంఘాలకు ముందుగా వివరాలు తెలపాలన్నారు. అశ్వినిరాజ మాట్లాడుతూ పిఎఫ్ చట్టాన్ని అమలు చేయకపోతే నేరమని హెచ్చరించారు. సిఐటియు చేసిన సూచనలు కార్మిక సంఘాలకు ముందుగా తెలియజేస్తామని, ప్రతి నెలా 27 తేదీ అవగాహన సదస్సులు జరుపుతామని తెలిపారు. ఈ సదస్సులో జిల్లా పిఎఫ్ కార్యాలయ కార్యదర్శి చంద్రశేఖర్, వాటర్ సప్లై యూనియన్ నుంచి ఓబిలేసు, తిప్పేస్వామి , మండల సిఐటియు నాయకులు పాల్గొన్నారు

సీఎం జగన్ హామీపై పుట్లూరులో సంబరాలు

ప్రజాశక్తి-పుట్లూరు

గండికోట నుంచి పుట్లూరు మండలానికి పైపులైన్ ఏర్పాటుకు రూ.250 కోట్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నార్పల సభలో హామీ ఇవ్వడంతో బుధవారం రాత్రి ఎంపీపీ భుమిరెడ్డి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, జగన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం రాఘవరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న పుట్లూరు మండలానికి సీఎం జగన్ గండికోట నుంచి నీటి సరఫరా కోసం రూ. 250 కోట్లు మంజూరు చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అలాగే మరో 3 నెలల్లో గండికోట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పుట్లూరు, కోమటికుంట్ల, జిసి పల్లి, సుబ్బారాయుడు సాగర్‌లకు నీరందించేందుకు పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడాన్ని స్వాగతిస్తూ సంబరాలు చేసుకొన్నారు. బాణసంచా కాల్చి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కోశారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కషి చేస్తున్న జగన్‌కు అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ మూలి వెంకటరామిరెడ్డి, సర్పంచిలు ఓబులేసు, మహేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రప్రటానికి పాలాభిషేకం చేస్తున్న వైసిపి నాయకులు

సిసి రోడ్లను సకాలంలో పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఉరవకొండ

'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం ద్వారా మంజూరైన నిధులతో చేపట్టిన సిసి రోడ్ల పనులను నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలని హావలిగి గ్రామ సర్పంచి గీతమ్మ, విడపనకల్ జేసీఎస్ మండల కన్వీనర్ భరత్ రెడ్డి పేర్కొన్నారు. 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా గురువారం వారు సచివాలయం-1 పరిధిలోని పనులను గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ. 15 లక్షలతో ఎస్సీ, బీసీ కాలనీల్లో సిసి రోడ్లు వేస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి, యువనేత ప్రణయ్‌రెడ్డి సహకారంతో అనేక అభివద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కళావతి, రాజమ్మ, వైసిపి నాయకులు రఘురాములు, రాజశేఖర్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్లు, స్వామి, ఎల్లప్ప, సూరి పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న గీతమ్మ, భరత్‌రెడ్డి

జేసీ దీక్షకు తెలుగు తమ్ముళ్ల మద్దతు

ప్రజాశక్తి-యాడికి

తాడిపత్రి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తాడిపత్రి పట్టణంలో మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నాలుగు రోజులుగా చేపట్టిన రిలే దీక్షను గురువారం విరమించారు. కాగా సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లినా అధికారుల్లో ఎటువంటి చలనం రాలేదు. దీంతో యాడికి టిడిపి నాయకులు పాదయాత్రగా వెళ్లి గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం జేసీ దీక్ష విరమింప జేశారు. ఈ కార్యక్రమంలో యాడికి టీడీపీ మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, వేలూరి రంగయ్య, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో తండ్రీకుమారుడు మృతి

ప్రజాశక్తి-గుమ్మఘట్ట

మండలంలోని గొల్లపల్లి సమీపాన గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తండ్రీకుమారులు మృతి చెందిన విషాధ ఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ సునీత తెలిపిన వివరాల మేరకు... రాయదుర్గం పట్టణానికి చెందిన షెక్షావలీ(32) తన కుమారుడు సలీం(8)తో కలిసి కర్ణాటక ప్రాంతమైన ఊడేవ్ గ్రామానికి వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. వీరు గొల్లపల్లి సమీపం వద్దకు వెళ్లగానే ఐచర్ లారీ ఒక్కసారిగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో తండ్రీకుమారులు ఇద్దరు అక్కడికక్కడే మతి చెందారు. కుమారుడు సలీంకు నాలుగు రోజుల క్రితం చేయి విరిగినందున నాటు వైద్యం కోసం రాయదుర్గం సమీపాన ఉన్న కర్ణాటక రాష్ట్రం ఊడేము గ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. భర్త కుమారుడు ఇద్దరూ ఒకేసారి మరణించడంతో మతుని భార్య కన్నీరుమున్నీరుగా విలపించింది. ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కడుపునొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-పుట్లూరు

కడుపు నొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం రాత్రి మండల పరిధిలోని కుమ్మలమల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన దళితుడు కె.నల్లప్ప(50)కు బుధవారం రాత్రి 10 గంటల సమయంలో కడుపు నొప్పి తీవ్రంగా రావడంతో ఆ బాధ భరించలేక శెనగలులో కలిపే క్రిమిసంహారక మాత్రలు మింగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే తాడిపత్రి ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపారు.

మోడీ ప్రభుత్వానికి ముగింపు పలుకుదాం..

ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్పయాదవ్

ప్రజాశక్తి-శింగనమల

ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని సాగనంపుదాం అనే నినాదంతో చేపట్టిన ప్రచార జాతాను గురువారం శింగనమలలోని అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభించారు. ఈ జాతా గోవిందరాయునిపేట, సోదనపల్లి, మట్లగొంది, సలకంచెరువు, కొరివిపల్లి, ఇరువెందుల, రాచేపల్లి, నిదనవాడ, తరిమెల, కల్లుమడి, గుమ్మేపల్లి, తండా, నాగులగుడ్డం మీదుగా సాగింది. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రతిపౌరుడు కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాలని, లేకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. శింగనమల మండల సీపీఐ కార్యదర్శి టి.రామాంజినేయిలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నా వైసిపి ప్రభుత్వం ప్రశ్నించకపోవడం దారణమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు మధుయాదవ్, ఓబుళపతి, బయన్న, స్వరనాగప్ప, రామసుబ్బారెడ్డి, చెన్నప్ప, తాతయ్య, నారాయణస్వామి, ప్రభాకర, కోనప్ప, మసూద్ వలి, దుబ్బన్న, సుంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పర్యటనలో పంచాయతీ కార్మికుల

పనితీరు అభినందనీయం

ప్రజాశక్తి-నార్పల

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నార్పల పర్యటన నేపథ్యంలో పారిశుద్ధ్యం నిర్వాహణలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, పంచాయతీ కార్మికుల పనితీరును జిల్లా కలెక్టర్ గౌతమి ప్రత్యేకంగా అభినందించారు. నార్పలలో సీఎం జగన్ పర్యటన విజయవంతం కావడంలో పంచాయతీ కార్మికుల పనితీరు అభినందనీయమని జిల్లా అధికారులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం జగన్ ఏప్రిల్ 17వ తేదీ నార్పలకు వస్తున్నారని తెలిసినప్పటి నుంచి ఈవోఆర్డీ లక్ష్మీనరసింహ, స్థానిక మేజర్ పంచాయితీ కార్యదర్శి అశ్వర్థనాయుడు, బొందలవాడ కార్యదర్శి శ్రీనివాసులు మండలంలోని ఇతర సచివాలయాల కార్యదర్శులు, పంచాయతీ కార్మికులను సమన్వయం చేసుకొని హెలీప్యాడ్ పరిసరాలు, నిరుపయోగంగా ఉన్న పెవిలియన్ భవనాన్ని శుభ్రం చేయడంతో పాటు నార్పల పంచాయతీ కార్యాలయం నుంచి క్రాసింగ్‌లోని ముఖ్యమంత్రి సభా వేదిక స్థలం వరకూ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. అయితే సీఎం పర్యటన వాయిదా పడడంతో ఎవరి గ్రామాలకు వారు వెళ్లారు. తిరిగి సీఎం పర్యటన 26వ తేదీ ఖరారైందని తెలియగానే కార్మికులు అదే ఉత్సాహంతో ముఖ్యమంత్రి కార్యక్రమం అయిపోయే వరకు నార్పలలోనే ఉండి పారిశుద్ధ్యం పనులు చేస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచి అభినందనలు అందుకొన్నారు.

పింఛన్ కోసం వృద్ధురాలి పడిగాపులు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండల పరిధిలోని ఉద్దేహాల్ గ్రామానికి చెందిన దళిత హులిగమ్మ(68)కు గతంలో పెన్షన్ వచ్చేది. ప్రస్తుతం వాలంటీర్లు పెన్షన్ రద్దు చేశారని వాపోతూ ఆమె గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం గేటు వద్ద అధికారుల కోసం పడిగాపులు కాస్తూ కనిపించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొడుకులు, కోడళ్లు తనను పట్టించుకోక ోపోవడంతో ఒంటరిగా ఉంటున్నానని, ప్రభుత్వం ఇచ్చే వృద్ధాప్య పెన్షన్‌పై ఆధారపడి జీవిస్తున్నానని పేర్కొంది. ఇప్పుడు పెన్షన్ రద్దు చేయడంతో అడుక్కు తినాల్సిన దుస్థితి వచ్చిందని కన్నీరు పెట్టుకొంది. వద్ధురాలు అని చూడకుండా పెన్షన్ రద్దు చేయడం ఇదెక్కడి న్యాయం అని ఆవేదన వ్యక్తం చేసింది. సీఎం జగన్ వద్దులందరికీ పెన్షన్ ఇవ్వాలని, వారి ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇస్తుంటే గ్రామాల్లో స్థానిక నాయకులు విభేదాలను దష్టిలో ఉంచుకొని దళితుల పెన్షన్లు తొలగించడం ఎంతవరకూ ధర్మము అని ప్రశ్నించింది.

ఎంపీడీవో వివరణ : ఈ విషయమై ఎంపీడీవో షకీలాను వివరణ కోరగా హులిగమ్మ దరఖాస్తు చేశారు.. పూర్తి వివరాలు సేకరిస్తామని దాటవేశారు.

ఎంపీడీవో కార్యాలయం తలుపు వద్ద కూర్చున్న మహిళ

సీఎం జగన్‌ను కలిసిన బొమ్మన శ్రీరామ్‌రెడ్డి

ప్రజాశక్తి-శింగనమల

సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నార్పలకు వచ్చిన సందర్భంగా డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. సీఎం జగన్ శింగనమల నియోజకవర్గం అభివద్ధికి కోట్ల రూపాయలు మంజూరు చేయడం సంతోషకరమని తెలిపారు. ముఖ్యంగా ఉల్లికల్లు, ఉల్లికంటిపల్లి గ్రామాలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద ముంపు బాధితులకు రూ.168 కోట్లు మంజూరు చేశారని తెలిపారు.

In the Court of the Hon'ble District Judge: Ananthapuramu

M.V.O.P.NO.226/2022

Between:
P.Liyakath Ali Khan @ Lalu ...Petitioner
V/s
Muragan and others ...Respondants

Notice to Respondent No:2

1.Santimalla Madhusudhan Reddy S/o Jayachandra Reddy, R/o 10 SSS Buildings, AV Road, Amarajpet, Bangalore City, Karnataka State.

పై దావాలో 2వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం తేది:09-05-2023 వ తేదికి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన కోర్టులో 09-05-2023వ తేదిన ఉదయం 10.30 గం॥లకు స్వయంగా గానీ మీ తరుపున లాయరు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కానిచో మీ పరోక్షమున కేసు తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:09-05-2023.

A.Nagarjun Reddy, Advocate
Anantapuramu, Cell:9440874191.

కఠోరమైన దీక్షకు నిదర్శనం భగీరథ మహర్షి

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

కఠోరమైన దీక్షకు భగీరథ మహర్షి జీవితం నిదర్శనంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతిని నిర్వహించారు. భగీరథుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా కష్టపడి విజయం సాధిస్తే అపర భగీరథుడని కొనియాడతారన్నారు. భగీరథ మహర్షి కఠోర దీక్ష చేసి భువికి గంగను తెప్పించాడని చరిత్ర చెబుతోందన్నారు. అలాంటి మహనీయుల జయంతిని ప్రభుత్వం పండగలా జరుపుకుంటోందన్నారు. వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి మాట్లాడుతూ భావితరాల వారు భగీరథ మహర్షి గురించి తెలుసుకోవాలన్న సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయన జయంతి నిర్వహించాలని ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహులు, డిఆర్ఒకొండయ్య, డైట్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో వివేకానంద విద్యార్థుల ప్రతిభ

కళ్యాణదుర్గం : ఇంటర్మీడియట్ ఫలితాల్లో వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు ప్రిన్సిపాల్ పద్మావతమ్మ తెలియచేశారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బైపీసీకి గ్రూపులో బి.రేఖ 918/1000, సీఈసీ విద్యార్థి మంజునాథ్ 849/1000 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విద్యార్థి శ్రీనివాసులు 420/470, సీఈసీ విద్యార్థి సాగర్ 444/500 సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల గౌరవసలహాదారు వెంకటేశులు, అధ్యాపకులు సురేష్, శివన్న, బాబా, రమేష్ తదితరులు అభినందించారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

బొమ్మనహాల్ : మండలంలోని కొలగానహళ్లి గ్రామంలో వెలసిన కాశీ విశ్వేశ్వర శివాలయం 5వ వార్షికోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త మాజీ ఎంపిపి షణ్ముకయ్య తెలిపారు. భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

ఆలయం నిర్మాణానికి విరాళం

పెనుకొండ : మండలంలోని ఆడదాకుల పల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ రామలింగేశ్వర ఆలయ నిర్మాణం కోసం కోడిపల్లి గోవర్ధన్ రెడ్డి తమ వంతుగా రూ.1,00111 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు గోవర్ధన్ రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు.

గ్రంథాలయం తనిఖీ

పెనుకొండ : పట్టణంలోని శాఖా గ్రంథాలయాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం.ఉమా మోహన్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పలు రికార్డులను పరిశీలించి సంతప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ మాజీ అధ్యక్షులు ఎల్ మోహన్ రెడ్డి, పెనుకొండ గ్రంథాలయ అధికారి కె.మహబూబ్ బాషా, గ్రంథాలయ పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

రొద్దం : రొద్దం శాఖా గ్రంథాలయాన్ని గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఉమామోహన్ రెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయనికి సంబంధించిన పలు రికార్డులు పరిశీలించారు. గ్రంథాలయ పన్ను వసూలుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి నాగరాజు, పాఠకులు పాల్గొన్నారు.

పవర్‌లూమ్స్‌పై చేనేత 11 రకాలు నేయరాదు

ఎన్‌ఫోర్స్‌మెంట్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ రాజారావు

మాట్లాడుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ రీజనల్ డిప్యూటి డైరెక్టర్ రాజారావు

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ధర్మవరం పట్టణంలో పవర్లూమ్స్‌లో చేనేతకు సంబంధించిన 11 రకాలను నేయకూడదని, అలా నేస్తే చట్టరీత్యా నేరమని ఎన్‌ఫోర్స్‌మెంట్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ రాజారావు పేర్కొన్నారు. గురువారం స్థానిక సెరిఫెడ్ కార్యాలయంలో పవర్లూమ్స్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ ధర్మవరంలో చాలా మంది చేనేత నుంచి వచ్చి పవర్‌లూమ్స్ మగ్గాలను ఏర్పాటు చేసుకున్నారన్నారు. పవర్‌లూమ్స్‌లో హ్యాండ్‌లూమ్ 11 రకాలు నేయకుండా చూడాలన్నారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించే బాధ్యత కూడా పవర్లూమ్స్ యజమానులపై ఉందన్నారు. పవర్ లూమ్స్‌లో చేనేత 11రకాలను నేయరాదని కేవలం 50శాతం వరకు జరీ వాడవచ్చన్నారు. గతంలో వారం రోజులపాటు తమకు ఉపాధి ఉండేదని, ప్రస్తుతం మూడురోజులు పనిదొరకదని చేనేత కార్మికులు పేర్కొం టున్నారన్నారు. ఇక నుంచి పవర్లూమ్స్ ప్యూర్ టూప్యూర్ నేస్తే చట్టరీత్యా కేసు నమోదు చేయడమేకాకుండా చీరను కట్ చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏడీ అప్పాజీ, సత్యసాయి జిల్లా చేనేత జౌళీశాఖ ఏడీ రమేష్ పాల్గొన్నారు. '

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

మాజీ మంత్రి శంకర నారాయణ

ప్రజాశక్తి -పెనుకొండ

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు నేరుగా అందుతున్నాయని మాజీ మంత్రి శంకర్‌నారాయణ పేర్కొన్నారు. గురువారం మండలంలోని యర్రమంచి గ్రామ పంచాయతీలోని హరిపురం, కురుబవాండ్లపల్లి గ్రామాల్లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పార్టీ శ్రేణులు సర్పంచి నాగమూర్తి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం ద్వారా వారి కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నాగమూర్తి, ఎంపిపి గీతా రామ్మోహన్ రెడ్డి, వైస్ ఎంపిపి రామాంజినేయులు, ఎంపిడీవో శివశంకరప్ప, వైసిపి మండల కన్వీనర్ నాగలూరు బాబు, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గహ సారథులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకరనారాయణ

సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే

మడకశిర రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధిలోని ఆర్ అనంతపురం గ్రామంలో గురువారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు వైఎస్ జగన్ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సరోజమ్మ నరసింహమూర్తి, కదిరేపల్లి సర్పంచి నరసింహమూర్తి, పంచాయతీ కార్యదర్శి లలిత, వైసిపి నాయకులు, పాల్గొన్నారు.

ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్‌లకు బకాయి బిల్లులు తక్షణమే మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ జేఏసీ అమరావతి జిల్లా అధ్యక్షులు ఆర్ఎన్.దివాకర్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ దశల వారీ పోరాట కార్యక్రమంలో భాగంగా గురువారం నగరంలోని పెన్షనర్ల కుటుంబాలను పరామర్శించే కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని హౌసింగ్ బోర్డ్ న్యూ రెవెన్యూ కాలనీలో నివాసం ఉంటున్న పెన్షనర్ మద్దిలేటయ్య రెవెన్యూ శాఖ, తపోవనంలో నివాసం ఉంటున్న శ్రీ నారాయణ, పౌర సరఫరాల శాఖ, బళ్లారి బైపాస్ రోడ్డు సమీపంలో నివసిస్తున్న రమేష్ ఆర్‌టిసి వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ దివాకర్‌రావు మాట్లాడుతూ ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని వ్యతిరేకిస్తూ నిరసనలు, ఆందోళనలు, దశల వారీ పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 3 పెండింగ్ డిఏలు, డిఏ అరియర్‌లు, పిఆర్‌సి అరియర్‌లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి జెఎసి అమరావతి సభ్యులు తోట చెన్నప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక శాఖ నూతన అధికారిని కలిసిన ఆపుస్మా జిల్లా అధ్యక్షుడు

అనంతపురం : అనంతపురం జిల్లా అగ్నిమాపక శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరెడ్డిని గురువారం సాయంత్రం అనంతపురం ప్రయివేటు పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు కుసుమ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రయివేటు పాఠశాలలకు ఫైర్ డిపార్ట్‌మెంట్ నుంచి ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు. కలిసిన వారిలో అనంతపురం ఆపుస్మా స్టేట్ చీఫ్– కోఆర్డినేటర్ కె. రామిరెడ్డి, నాయకులు ఎం. మధుసూధన్ రెడ్డి, జలాల్, నాగరాజు, రామచంద్ర రెడ్డి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కె.సుబ్బారెడ్డి, నగర కార్యవర్గ సభ్యులు ఎస్.రవిశంకర ప్రసాద్ పాల్గొన్నారు.

బృందావనం పార్టీ ఏర్పాటు

అనంతపురం కలెక్టరేట్ : అన్ని వర్గాల వారికి రాజ్యాధికారాన్ని చేరువ చేయాలన్న సంకల్పంతో బృందావనం పార్టీని ఏర్పాటు చేసినట్లు బృందావనం పార్టీ అధ్యక్షులు వి.రామన్న ప్రకటించారు. గురువారం స్థానిక ఎన్జీవో హోంలో బృందావనం పార్టీ ఆవిర్భావ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రామన్న మాట్లాడుతూ బందావనం పార్టీతోనే బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజ్యాధికార సమానత్వం సాధ్యమని తెలియ జేశారు. ఈ సభలో సాంఘిక ఆర్థిక రాజకీయ విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ గుర్తు కాషాయ రంగు జెండా మధ్యలో శంఖం గుర్తు ఉంటుందన్నారు.

రాయదుర్గం జడ్జి బదిలీ

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విధులు నిర్వహిస్తున్న జడ్జి లావణ్య కడప జిల్లా కమలాపురం కోర్టుకు బదిలీ అయ్యారు. స్థానిక కోర్టుకు జూనియర్ సివిల్ జడ్జిగా ఇంతవరకు ఎవరిని నియమించలేదు. అనంతపురానికి చెందిన జడ్జికి స్థానిక జూనియర్ సివిల్ జడ్జిగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

తంగేడుకుంట సోత్రియం భూముల పత్రాలు పరిశీలన

పుట్టపర్తి అర్బన్ : ఒడిసి మండలం తంగేడు కుంట కు చెందిన రైతువారి సోత్రియం భూముల ఒరిజినల్ పత్రాల పరిశీలన పక్రియను అధికారులు గురువారం చేపట్టారు. జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో 36 మంది దరఖాస్తుదారుల పత్రాలు పరిశీలించారు. అనంతరం రైతు వారి పట్టాల మంజూరు చర్యలు చేపట్టడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఒరిజినల్ పత్రాలు లేని వారు సర్టిఫైడ్ నకలును సబ్ రిజిస్టర్ వారి నుంచి పొంది సమర్పించాల్సి ఉంటుందన్నారు. అర్హులైన రైతులకు పట్టాలు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఓడిసి తహశీల్దార్ శ్రీధర్, కలెక్టరేట్ డిప్యూటీ తహశీల్దార్ నాగార్జున రెడ్డి, పాల్గొన్నారు.

కన్నుల పండువగా గంధం మహోత్సవం

పెనుకొండ : పట్టణంలోని గోనిపెంట రోడ్డు నందు గల షేక్ సయ్యద్ షా మహమ్మద్ కమృద్దీన్ అలీ దర్గాలో గంధం మహోత్సవం గురువారం కన్నులు పండువగా జరిగింది. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గంధం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకూ చెందిన మత పెద్దలు, భక్తులు, పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

గాండ్లపెంట : స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ మాధవరెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. మండలంలో శాంతిభద్రతల గురించి అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ భవ్యకిషోర్ రూరల్ సీఐ శంకర్ నాయక్, జమేదార్ రామయ్య, శ్రీనివాసులు, సిబ్బంది నాగరాజు, భాస్కర్, రాజు, బాలాజీ నాయక్, మురళి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు అందజేత

పుట్టపర్తి రూరల్ : పుట్టపర్తి మండల పరిధిలోని యనమలపల్లి భవిత పాఠశాల, గోకులంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు బుధవారం పంపిణీ చేశారు. శ్రీ వాణి బ్లో సమ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆవిన్, గీత, కేసరి, సహకారంతో తొలుత గోకులంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామగ్రితో పాటు సత్యసాయి ఫోటోలు, విభూది అందించారు. అనంతరం యనమలపల్లి భవిత పాఠశాల విద్యార్థులకు సిద్ధార్థ కోచింగ్ సెంటర్ లోని విద్యార్థులకు పండ్ల రసాలు, బిస్కెట్లు ,స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకురాలు మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవుల్లో జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లలిత జవహర్‌లాల్, శ్రీవాణి శ్రీనివాస్ ప్రసాద్, అధ్యాపకులు ఏచూరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.66.27 లక్షలు

కదిరి టౌన్ : ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానానికి సంబంధించిన హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు గురువారం లెక్కించారు. నగదుగా రూ.66,27,288 లు నగదుగా వచ్చిందన అధికారులు తెలిపారు. అంతేకాకుండా 1102 అమెరికా డాలర్లు వచ్చినట్లు వివరించారు. ఈ మొత్తం 42 రోజులకు వచ్చినట్లు అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమములో ఆలయ కార్యనిర్వణాధికారితో పాటు ఆలయ కమిటి ఛైర్మెన్ జెరిపిటి గోపాల క్రిష్ణ, హుండీ పర్యవేక్షణాధికారి నరసింహరాజు, కెనరా బ్యాంకు కదిరి మేనేజర్ శ్రీ.మధుసుధన్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.